మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 18 నవంబరు 2023 పేజీలు 8

# సకల జనుల విజయ సంకల్ప సభను జయప్రదం చేయండి

**- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని మేళ్లచెరువు క్రాస్‌రోడ్, మార్కెట్ యార్డ్ వెనుక శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించే సకల జనుల విజయ సంకల్ప సభను జయప్రదం చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. శుక్రవారం డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమేవశంలో ఆమె మాట్లాడారు.. తెలంగాణలో అధికారంలో రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఇందులో భాగంగా నిర్వహించే సకల జనుల విజయ సంకల్ప బహిరంగ సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మిగతా 2లో

# దళిత బిడ్డలకు క్వార్టర్ విస్కీలు మీకు కోట్ల రూపాయలా?

**- నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో మరుగుదొడ్లలో బడుగు జీవుల నివాసం**
**- ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని అసమర్ధ పాలన**
**- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి కెసిఆర్ తోపాటు ఆయన అనుచర గణం దోపిడి దొంగలను ఈ ఎన్నికల్లో ఇంటికి పంపించాలని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం నాగర్ కర్నూల్ జెడ్పిహైస్కూల్ ఆవరణలో బిఎస్పీ నిర్వహించిన బహిరంగ సభలో ఆర్ఎస్పి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అగ్రవర్ణాల దోపిడీ దొంగలు ఒకటైనప్పుడు పేద ప్రజలు, దళిత బడుగు బలహీన వర్గాల బిడ్డలు ఎందుకు ఏకం కారాదని అన్నారు. పోలీసులు ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు నెల జీతాలు కూడా సరిగ్గా ఇవ్వలేని వారు ఏం పాలన చేస్తారని అలాంటి వారికి చరమ గీతం పాడాల్సిన సమయం వచ్చిందని అన్నారు. నాగర్కర్నూల్ మిగతా 2లో


నాగర్ కర్నూల్ బహిరంగ సభలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

# దౌర్జన్యాలు, కబ్జాలే మంత్రి ఎజెండా



- రాష్ట్రంలో రాబోయేది భా.జ.పా ప్రభుత్వమే
- మంత్రిని పారదోల్తేనే పాలమూరులో ప్రశాంతత
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజాప్రతినిధి ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం మంచి పద్ధతి కాదని, మహబూబనగర్‌లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ దౌర్జన్యాలు, కబ్జాలు, అరాచకాలే ఎజెండాగా పాలన సాగిస్తున్నారని బిజెపి జాతీయ కార్యదర్శి బండి సంజయ్ ఆరోపించారు. అసెంబీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఇక్కడ నిర్వహించిన రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం బోక్కలోని పల్లి చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ర్యాలీగా మహబూబ్‌నగర్‌లోని క్లాక్‌టవర్ చేరుకొని కార్నర్ మీటింగ్ నిర్వహించారు. బండి సంజయ్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో టిఆర్‌యస్ అభ్యర్థి మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి తన స్వార్థం కోసం భూకబ్జాలు, దౌర్జాన్యాలు, అరాచకాలు చేయిస్తూ ప్రజల్లో భయందోలన కలిగించారన్నారు. సమస్యలపై ఎవరైన నిలదీస్తే పోలీసులచే కొట్టించి అక్రమ కేసులు నమోదు చేయించడం కారణంగా పాలమూరులో మంత్రి తీరుపై బాధితుల సంఖ్య పెరిగింది అన్నారు. ఈ ఎన్నికల్లో మంత్రిని ఓడించి ఇక్కడి నుండి పారద్రోలితే పట్టణం ప్రశాంతంగా ఉంటుందన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల విషయంలో పేదలకు కాకుండా తనకు ఇష్టం వచ్చిన వారికి ఇంటివద్దనుండే పట్టాలు పంపిణి చేయడం మంత్రి అధికార దుర్వినియోగానికి నిదర్శనం అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం 2 లక్షల 40 వేల ఇండ్లను మంజూరు చేస్తే పాలమూరులో ఈ ఇండ్లు ఎవ్వరికి ఇచ్చారో మంత్రిని నిలదీసి అడగాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాబోయేది బిజెపి ప్రభుత్వమే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను అనేక మార్లు పాలమూరును సందర్శించానని పాదయాత్ర సందర్భంలో ఈ ప్రాంతం ఎట్ల ఉన్నదో ఇప్పుడు కూడా అదే మిగతా 2లో

# అవినీతికి పాల్పడితే రాళ్లతో కొట్టండి..

**- బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ, దేవాలయాల భూములు కబ్జా**
**- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేగారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ, దేవాలయాల భూములు కబ్జా కు గురైన్నాయని వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండలంలోని రంగాపురం, పెంచికలపాడు, బునియాదిపురం, సూగురు గుమ్మడం, యాఫర్ల గ్రామాలలో మేఘారెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక ఏమాత్రం అవినీతి అక్రమాలకు పాల్పడిన తనను నియోజకవర్గ ప్రజలు రాళ్లతో కొట్టి చంపాలన్నారు. ఎమ్మెల్యేగా అంత నిజాయితీగా ఉంటానని ఆయన భరోసిచ్చారు. ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వివరిస్తూ తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సందర్భంగా 2 లక్షల రుణమాఫీ, నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఫైళ్లపైన సంతకం చేస్తుందని ఆయన సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మన్యం , యూత్ అధ్యక్షులు రాజు, టౌన్ యూత్ అధ్యక్షులు సాయి గౌడ్ , రంగాపూర్ నాయకులు రామచంద్ర రెడ్డి, హనుమన్న, ధర్మారెడ్డి ,ఈర్లదిన్నె గ్రామస్తులు సుధాకర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బాలస్వామి, పకీరయ్య, నరసింహ, లక్ష్మన్న ,పెద్ద నరసింహ, బోయ రాములు. ఖిల్లాఘనపురం మండల నాయకులు మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య, రైతుబంధు అధ్యక్షులు వెంకట్రావు, మార్కెట్ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మానాజీపేట సర్పంచ్ సతీష్ , మండలాధ్యక్షుడు చెన్నయ్య,తోపాటు గ్రామస్తులు మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే తండాల వృద్ధి

**- అభివృద్ధి చేసే బీఆర్ఎస్ వైపు ఉంటారా!.. అంధకారం చేసే !కాంగ్రెస్ వైపు ఉంటారా ప్రజలే ఆలోచించుకోండి - ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**బాలానగర్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఈసారి ఎన్నికల్లో కారు మనదే సర్కారు మనదే అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ మండలంలోని మోతి ఘనపూర్, రూప్సింగ్ తండా, గుండేడ్, పం చాంగుల గడ్డ తండా, కుషన్ గుడా తండా, జీడిగుట్ట తండా, జాలుగడ్డ తండా, పలుగుల గడ్డ తండా, చత్రు నాయక్ తండా, సీతమ్మ తండా, ఈతమ్మ గడ్డ తండా, నేరళ్లపల్లి, రాంజీ తండా, దేగావత్ తండా, రాములు నాయక్ తండా, దాస్య తండా, వాయల్ కుంట తండా, బావాజీ తండా, మర్రిచెట్టు తండా, గండికుంట తండా, గుడిబండ తండాలలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నా రు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే రాష్ట్రం అంధకారం అవుతుందని ! కాంగ్రెస్ కు ఓటు వేస్తే కష్టాలు తప్పవనీ ! అన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని, ఆలోచించి ఓటేసి అభివృద్ధి వైపు నిలవాలన్నారు. గ్రామ గ్రామాన బీఆర్ఎస్ ప్రచారం జోరుగా కొనసాగుతుందన్నారు. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీ వైపు ఉంటారో రాష్ట్రాన్ని అంధకారం చేయాలని చూస్తున్న ! కాంగ్రెస్ వైపు ఉంటారో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందే ఉందని మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని లక్ష్మారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో టిజిసిసి చైర్మన్ వాల్యా నాయక్, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, వైస్ వెంకటాచారి, చేన్నారెడ్డి, గోపాల్ రెడ్డి, మాలతి యాదిరెడ్డి, గంగా రవి నాయక్, లింగునాయక్, మంజునాయక్, ఇప్పనూరి శంకర్, రవి నాయక్, రాములు నాయక్, వెంకట్ రాములు గౌడ్, శ్రీధర్ గౌడ్, శంకర్ నాయక్, సుప్ప ప్రకాష్, కిషన్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, బాసు నాయక్ , గణేష్ గౌడ్, రవి నాయక్, సుధాకర్, పాషా, శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## సకల జనుల విజయ సంకల్ప సభను జయప్రదం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని, బిసి బిడ్డ ముఖ్యమంత్రి అవుతాడని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ సభా ప్రాంగణంలో బిజెపి మేనిఫెస్టో ప్రకటించనున్నట్లు తెలిపారు. దేశ ప్రజల అభివృద్ధి కొసం బిజెపి కృషి చేస్తుందని, పేద వారిని బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర పాషా కార్యవర్గ సభ్యులు వెంకటాద్రి రెడ్డి, అయ్యప్ప రెడ్డి ,జిల్లా ఇన్చార్జి చందు పాటిల్ రాష్ట్ర స్పోక్ పర్సన్ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దళిత బిడ్డలకు క్వార్టర్ విస్కీలు మీకు కోట్ల రూపాయలా?

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలో బాత్రూంలో బడుగు జీవులు నివాసంగా ఉండటం ఇక్కడి ఎమ్మెల్యేకు సిగ్గుచేటు అన్నారు .పాలమూరు డిండి ఎత్తిపోతల పథకం ఏమయ్యాయి అని ప్రశ్నించారు .నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దళిత బిడ్డలకు విస్కీలు తాపుతున్నాడని ఆయన మాత్రం కోట్లు సంపాదిస్తున్నారని విమర్శించారు. విస్కీలకు బదులుగా ఆయన చేసే బట్టల వ్యాపారంలో భాగస్వామ్యం ఇచ్చి దుకాణాలు పెట్టించి వ్యాపారం నేర్పించాలని డిమాండ్ చేశారు. తాగుడు మాకు దోపిడీ సొమ్ము మీకా అంటూ ప్రశ్నించారు .నాగర్ కర్నూల్ లో నల్లమట్టి జనార్దన్ రెడ్డి ,నాగం జనార్దన్ రెడ్డి ,కూచకుల్ల దామోదర్ రెడ్డిలు ఎస్సీ, బీసీ బిడ్డలను ఎదగనీయకుండా చేస్తున్నారని ఆరోపించారు. బిఎస్పి నాగర్ కర్నూల్ అభ్యర్థి కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ దోపిడీ దొంగలకు పేదవారికి మధ్య జరుగుతున్న పోరాటం ఇ దని బహుజనుడైన అధికారం కట్టబెట్టాలని విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సభ వేదికపై ఉమ్మడి జిల్లా తో పాటు దేవరకొండ బి ఎస్పి అభ్యర్తులను పరిచయం చేశారు .సభకు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ అధ్యక్షత వహించారు.

## దౌర్జన్యాలు, కబ్జాలే మంత్రి ఎజెండా

(మొదటిపేజీ తరువాయి)

విధంగా కరువు ప్రాంతంగా ఉందన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువకులు కూడా ఉపాధికోసం వలస వెళ్తుండడం శోచనియం అన్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం స్వయంగా కెసిఆర్ ఇంట్లోనే గ్రూప్ రాజకీయాలు జరుగుతున్నాయని, మంత్రి కెటిఆర్, కవిత, హరీష్‌రావులు ఎవరికివారుగా సిఎం కుర్చీకోసం దస్తి వేసి ఉన్నారు అన్నారు. ఇప్పుడు కారు టైర్లు పంక్షార్ అయ్యాయి అని ప్రజలు నమ్మే స్థితిలో లేరు అన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఎజెండా ఒక్కటే అని ఈ రెండు పార్టీలకు ఓటు వెయ్యరాదు అని బండి సంజయ్ కోరారు. మహబూబ్‌నగర్‌లో వలసలు అదేవిధంగా ఉన్నాయి అని పెంషన్లు, రేషన్ కార్డులు, డబుల్‌బెడ్‌రూంలో అందని ప్రజలు టిఆర్‌యస్ ప్రభుత్వానికి శాపనర్థాలు పెడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి ఎపి మిథున్ రెడ్డి, మాజీ ఎంపి ఎపి జితేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మజా రెడ్డి, బాల్‌రాజ్, జిల్లా బిజెపి అధ్యక్షులు వీరబ్రహ్మాచారి, మీడియ ఇన్‌ఛార్జి కోస్గి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త అంతక్రియలో పాల్గొన్న రతంగ్ పాండు రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండలం గున్ముక్ల గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త మంగలి శివకుమార్ నిన్న సాయంత్రం రోడ్డు ప్రమాదంలో చనిపోయారు, విషయం తెలుసుకున్న నారాయణపేట బీజేపీ అభ్యర్థి రతంగ్ పాండు రెడ్డి తన కుమారుడు అయిన డాక్టర్ రాజేష్ రెడ్డి ని పంపించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి, చివరి దాకా ఉండి అంత్యక్రియలు లో కార్యకర్తలతో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని కలిసిన సిపిఐ జిల్లా నాయకులు




**వంగూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణను శు క్రవారం సిపిఐ జిల్లా నాయకులు చిలు వేరు శ్రీనివాసులు అడ్వకేట్ గుండె మల్లేష్ అశోక్ గడ్డం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ సిపిఐ పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా డాక్టర్ వంశీకృష్ణకు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించని బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి వంశీకృష్ణను గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

# కురుమయ్యకు సువర్ణ కాంతులు : నేడు అలంకారోత్సవం







**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** పల్లె ప్రజల ఆరాధ్య దైవం, వెంకటేశ్వరుడి ప్రతిరూపముగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్స వాలలో భాగంగా నేడు స్వామివారికి ముక్కెర రాజ వంశీయులు చేయించిన విలువైన బంగారు ఆభరణాలతో అలంకారోత్సవం జరగనుంది .వనపర్తి జిల్లా ఆత్మకూరులోని ఎస్‌బిఐ బ్యాంకులో భద్రపరిచిన బంగారు ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి మదనపూర్ మండలం కొత్తపల్లి, దుప్పల్లి గ్రామాల మీదుగా అమ్మాపూర్ గ్రామానికి చేరుస్తారు. అక్కడ ముక్క ర రాజవంశీయులైన రాజా సోంభోపాల్ స్వగృహములో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడ మేళ తాళాల తో భారీ ఊరేగింపు గా బంగారు ఆభరణాలను తీసుకువచ్చి కురుమయ్యకు అలంకరిస్తారు. రత్నాలు పొదిగిన కెరటాలు, వజ్రపురాలు ,పచ్చలు పొదిగిన మేల గజ్జులు, హస్తాలు, శంకు చక్రాలు, బుజకిరటాలు, మకర కుండరాలతో స్వామి వారు నిలువెల్లా సువర్ణ బూషితుడై భక్తులకు దర్శనం ఇస్తాడు. ఉదయం ఆత్మకూరులో ప్రారంభమైన ఆభరణాల శోభాయాత్ర సాయంత్రం కురుమూర్తి కొండలకు చేరుతాయి. అక్కడ ఆభరణాలు లెక్కించి ఆలయ అర్చకులకు అప్పగిస్తారు.

**19న ఉద్దాల మహోత్సవం..** స్వామివారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవం. ఈ వేడుకకు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. స్వామివారి శరణు ఘోషతో కురుమతి గిరులు పులకరిస్తాయి. శివసత్తుల ఆటలు ,పాటలు చూసిన ప్రతి భక్తుడు పులకరించి పోతారు. ఏడుకొండలు గోవింద నామస్మరణతో మార్మోగుతాయి. వారం రోజులపాటు నియమనిష్టలతో దళితులు తయారుచేసిన స్వామి వారి పాదుకులను కురుమూర్తి కొండలకు ప్రత్యేక పల్లకిలో తరలిస్తారు. లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. జాతరలో వెలిసిన వ్యాపార సముదాయాలు కురుమూర్తి స్వామి జాతరలో వివిధ వ్యాపారాల నిర్వహించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు తరలివచ్చి వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్నారు. హెూటల్లు, మిఠాయి దుకాణాలు, ఫ్యాన్సీ దుకాణాలు ,రంగులరాట్నాలు వెలిశాయి.

# బిజెపి జిల్లా అధ్యక్షుడికి నీతి పత్రం అందజేస్తున్న దృశ్యం

### - స్త్రీని ది సిబ్బంది సమస్యలపై బిజెపి జిల్లా అధ్యక్షుడికి వినతి పత్రం



**కొల్లాపూర్ ,మేజర్ న్యూస్:** మండల సమాఖ్యల భాగస్వామ్య సంస్థ స్త్రీనిధిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారంలో మద్దతు కోరుతూ సంస్థ మరియు సిబ్బంది అభివృద్ధికి దోహదపడే పలు అంశాలను పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచాలని కోరుతూ స్త్రీనిధి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావుకు అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందించారు. క్షేత్రస్థాయి సిబ్బంది చాలీ చాలని వేతనంతో పనిచేస్తున్నారని, సంస్థ లో సిబ్బంది కొరత కారణంగా ఉన్నవారిపై అధిక భారం పడుతుందని, మహిళా సిబ్బందికి కనీస సౌకర్యాలు లేకపోవడంతో క్షేత్రస్థాయిలో విధి నిర్వహణ ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. సంస్థ ద్వారా పేద మహిళలకు తక్కువ వడ్డీకి రుణం అందిస్తున్నారని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నారని ఈ సేవలు నిరాటంకంగా కొనసాగాలంటే క్షేత్ర స్థాయిలో తగిన సహకారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సుధాకర్ రావు సానుకూలంగా స్పందించి సిబ్బంది సమస్యల పరిష్కారం పార్టీ పరంగా తోడ్పాటు నందిస్తామన్నారని సిబ్బంది ఏకతాటిపై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారని నాయకులు తెలిపారు.

# వచ్చేది ప్రజాస్వామ్య ప్రజా పరిపాలననే - పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి



**తెలకపల్లి మేజర్ న్యూస :** వచ్చేది ప్రజాస్వామ్య ప్రభుత్వమేనని పీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో దొరల పాలన చర నుండి బయటపడాలని ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజు నడుస్తున్నదని బి ఆర్ ఎస్ నాయకులకు పోలీసులు ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం ఉండేది కేవలం 16 రోజులేనని, త్వరలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని ప్రజల వద్దకు పాలనలో భాగంగా ప్రజా దర్బార నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తారన్నారు, ప్రస్తుత రాష్ట్రంలో ప్రజల హక్కులను అడిగే అవకాశం లేదని హక్కులను హరించే విధంగా ఉందని ఆయన అన్నారు, తనలో ఇదే విధమైన పరిపాలన ఉంటే తెలంగాణ వచ్చేదాని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం కాంగ్రెరాములమ్మ), మంద జగన్నాథం, పార్టీలో చేరడం హర్షణీయమని వారికి స్వాగతం పలుకుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పిసిసి కార్యదర్శి రాములు, జెడ్పిటిసి సుమిత్ర, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మనోహర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ జెడ్పిటిసి నారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ నరేందర్ గౌడ్, మాజీ సింగల్ ఉండవ్ చైర్మన్ రంగారెడ్డి, శ్రీనివాస్ బహదూర్, రాజమహేందర్ రెడ్డి, నగేష్, రఘు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి

### - బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక - దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూదన్ రెడ్డి అన్నారు శుక్ర వారం దేవర కద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని, నెల్లికోండి, సీతారాంపేట, పెద్ద వడ్డేమాన్, చిన్న వడ్డెమాన్ ఎదులాపూర్, మండల కేంద్రంలోని చిన్న చింతకుంట లో ప్రచారము నిర్వహించారు ఈ సందర్భంగా దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జీ మధుసూదన్ రెడ్డి సమక్షంలో పర్దిపూర్ చిన్నచింతకుంట బిఆర్ఎస్ పార్టీనుంచి ఫర్ధి పూర్, ఎంపిటిసి, శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ శకుంతల కృష్ణారెడ్డి లింగారెడ్డి రాజిరెడ్డి కృష్ణారెడ్డి జగదీష్ గౌడ్ నర్సింలు బాలరాజు చిన్నచింతకుంట లో మాజీ, కో, ఆప్షన్ సభ్యులు, దళిత క్రిస్టియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జి,జి, పౌలు , ఆధ్వర్యంలో 60, మంది, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా జి, మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ గాలులు వీస్తున్నాయని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆయన తెలిపారు అభివృద్ధి జరగాలంటే కేవలము కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని తెలిపారు ఈ నెల 30 తారీఖున జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ప్రజలు ఎలాగ పని చేశారో అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు దేవరకద్ర నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని జి,యం,ఆర్,పిలుపునిచ్చారు ఇప్పటికే 6, గ్యారెంటీ స్కీములను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ కార్యకర్తలు విజయవంతమయ్యారని మున్ముందు కూడా ఇలాగే సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మండల నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో బి.ఆర్.ఎస్ నాయకులు

మక్తల్,రూరల్ మేజర్‌న్యూస్: మక్తల్‌మండల పరిధిలోని దాసర్ దొడ్డి,గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు గుళ్లరాజు, చిన్న దాసరి వెంకటేష్, ఆధ్వర్యంలో కార్యకర్తల తో విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నిరుపే దలకు ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిందని అందుకే కారు గుర్తుకు ఓటు వేసి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో దాదాపుగా వందమంది గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

గండీడ్ మేజర్ న్యూస్: దేశంలో ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.రామ్మోహన్ రెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం గండీడ్ మండలంలోని జక్లపల్లి, జిన్నారం,జిన్నారం తండా, చేలిమిళ్ళ,కొమిరెడ్డిపల్లి ఆశిరెడ్డిపల్లి గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొని సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదరించి గెలిపిస్తే రెండు నెలలలో 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. జక్లపల్లి మాజీ సర్పంచ్ మొగులయ్య బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొగులయ్యకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీత,ఎంపిటిసి వెంకట్ రామ్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,మాజీ సర్పంచ్ రాములు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్యా నాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలి

ఉట్కూర్, మేజర్ న్యూస్: ఉట్కూర్ మండలం బిజ్వార్ గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథాపార్టీ, పోస్టర్, కరపత్రం రిలీజ్ చేశారు. పార్టీ డివిజన్ నాయకులు సిద్ధు, మాట్లాడుతూ గత రెండు సార్లు అధికారం ఇచ్చిన ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేదు. ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కాలేదు దళితులకు మూడెకరాల భూమి దక్కలేదు అందరికీ దళిత బంధు, మైనార్టీ,బిసి బంధు,రాలేదు ఒక్క పేదవాడికి కూడా ఇండ్ల జాగా ఇల్లు రాలేదు రేషన్ కార్డులు ఇవ్వలేదు తిరిగి అవే వాగ్దానాలు ఇప్పుడు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న బిఆర్ఎస్ వాగ్దానం అమలు కాలేదు మతోన్మాద ఫాసిస్టు నిరంకుశ విధానాలను అవలంబిస్తున్న బిజెపి టిఆర్ఎస్ పార్టీలను ఓడించాలన్నారు. గ్రామ నాయకులు టి కతలప్ప , తమ్మప్ప రామలింగం, కొండప్ప పరుషరామ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్: జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. మక్తల్ యస్.ఐ-2 ఆచారి మక్తల్ టౌన్ లో యస్.ఐ-2 ఆచారి ప్రజలకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యస్.ఐ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, హెచ్.సి లాల్ సింగ్, పిసి నరేష్, హెచ్.జి లు భాను, శ్రీహరి మొదలగువారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా అవకాశమివ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి





కల్వకుర్తి మేజర్ న్యూస్: ఎమ్మెల్యేగా అవకాశమివ్వండి కల్వకుర్తి నియోజవర్గాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేసి చూపిస్తానని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజవర్గ పరిధిలోని తలకొండపల్లి, ఆమనగల్ మండలాల్లోని చీపునుంతల, తుమ్మలకుంట తండా, శెట్టిపల్లి, గౌరారం, కోనాపూర్, రామ్ నుంతల గ్రామాలలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఠాకూర్ బాలాజీ సింగ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఆమనగల్ ఎంపీపీ అనిత, వైయస్సార్సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అర్జున్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లపై విస్తృతంగా ప్రచారం చేశారు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం ఆగమయిందని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు ముందుకు వస్తున్నారని ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని వాళ్ళ మాటలు ప్రజలు నమ్మొద్దని సూచించారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు, కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల బతుకులు మారుతాయని, ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందన్నారు, కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు, కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో వివిధ గ్రామాల, బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ప్రచారానికి ఆయా గ్రామాలకు వస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి కి స్వచ్ఛందంగా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు సప్పులతో ఘన స్వాగతం పలికారు, ఆయన అడుగులో అడుగై యువత భారీ సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలు తప్పకుండా నమోదు చేయాలి

### - రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్



గద్వాల మేజర్ న్యూస్: గద్వాల నియోజవర్గ ఎన్నికల అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల నమోదు, బ్యాంక్ అకౌంట్ నిర్వహణ, నిబంధనలపై, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు.. రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అవగాహన కల్పించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల శాసనసభ ఎన్నికల్లో పోటీలో నిలబడ్డ అభ్యర్థులు, ఎన్నికల ఖర్చుల వివరాలు తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను పార్ట్ ఏ, పార్ట్ బీ, పార్ట్ సీ కాలమ్స్ పూర్తిగా ఫిలప్ చేయాలని అన్నారు. అభ్యర్థి అనుమతితో ప్రచారం చేసే కార్యకర్తల ఖర్చుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. అభ్యర్థి అనుమతి లేకుండా క్యాండిడేట్ పోస్టర్లు, జెండాలు, కరపత్రాలు పంచితే వారిపై 171 హెచ్ కింద కేసు నమోదు చేస్తామని అన్నారు. ఒక్కో అభ్యర్థికి రూ. 40 లక్షల వరకు ఖర్చు చేయడానికి వీలుందని, అంతకు మించి చేస్తే పార్ట్ ఏ లో అన్ని ఖర్చులకు సంబంధించిన రికార్డులను నమోదు చేయాల్సి ఉంటుందని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. ఎన్నికల అభ్యర్థుల పోటోలతో పాత మెటీరియల్ వాడినా, అనుమతి లేకుండా వాహనాలు ఉపయోగించినా కేసు బుక్ చేస్తామని తెలిపారు. స్టార్ క్యాంపెయినర్ ల వెహికల్ మీద అభ్యర్థి ఫోటో ఉంటే అది అభ్యర్థి ఖర్చుల లెక్కల్లో జమ అవుతుందని, కొత్త బ్యాంకు అకౌంట్ నుంచి మాత్రమే ఎన్నికల ఖర్చుల లావాదేవీలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో గద్వాల ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయ భాస్కర్ , సహాయ పరిశీలకులు నారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటింటి ప్రచారం



అడ్డాకుల, మేజర్ న్యూస్: రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు హస్తము గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుసూదన్ రెడ్డిని గెలిపించాలని నాయకులు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. కెసిఆర్ ప్రతిసారి ఎన్నికల సమయంలో ఎన్నో వాగ్దానాలు చేసి వాటిని మరిచిపోయారని వివరించారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్రూం ఇండ్లు, ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. అనంతరం అడ్డాకుల మండల కేంద్రంలోని రెండు జామెమజిద్ లలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అమలు చేసే మైనార్టీ డిక్లరేషన్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆజం, రాములు, బాలయ్య, డిసిసి కార్యదర్శి విజయ మోహన్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కో ఆర్డినేటర్ షఫీ అహ్మద్, అడ్డాకుల గ్రామ పార్టీ అధ్యక్షులు కుమ్మరి రాములు, నాయకులు దశరథ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నిరంజన్ గౌరి, హనుమంతు, ప్రేమ్ కుమార్, మోహన్, రవి, రాములు యాదవ్, ఖలీల్ సాబ్, షాకీర్ , జహంగీర్, నిసార్ పాషా, అజహర్, జాఫర్, చాంద్ పాషా , దాదేవలి, మౌలాలి, తాహేర్, సుభహాన్ , మొహమ్మద్ గౌస్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతుర్లు డాక్టర్ ప్రత్యూష, తేజశ్విని





వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్: మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో సోలిపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపారని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి , కూతుర్లు ప్రత్యూష , తేజశ్విని లు చెప్పారు. శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారు ఎన్నికల ప్రచారం చేశారు. ముందుగా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలిపూర్ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించే రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపును తీసుకొని రావడం జరిగిందని వారు వివరించారు. రూ 3 లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ ప్రాంగణం అసంపూర్తి పనుల నిర్మాణం, రూ 3 లక్షలతో వాల్మీకి కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ వర్క్ నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. రూ 50 లక్షలతో సోలిపూర్ నుంచి కోతలకుంట తండా వరకు బిటి రోడ్డు నిర్మాణం, రూ 11కోట్ల 86 లక్షలతో 236 నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, రూ 20 లక్షలతో ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణం పనులు చేయడం జరిగిందని వారు చెప్పారు, రూ 5 లక్షలతో యూత్ భవనం నిర్మాణం, రూ 4 లక్షలతో సబ్ సెంటర్ నిర్మాణం, రూ 5 లక్షలతో యాదవ భవన నిర్మాణం, రూ కోటి 28 లక్షల 90 వేలతో 33 సిసి రోడ్ పనులు ఇలా ఎన్నో పనులు చేయడం జరిగిందని అభివృద్ధి పనులన్నీ మీ కండ్ల ముందు ఉన్నాయన్నారు. గత ఎన్నికల్లో మించిన మెజారిటీ అందించి మరోసారి అవకాశం ఇవ్వాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫోరం సలహా మండలి సభ్యులు లక్ష్మారెడ్డి, సర్పంచ్ పద్మ శ్రీ, మార్కెట్ వైస్ చైర్మన్ బాలేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పురేందర్ రెడ్డి, రాష్ట్ర సహకార సంఘం సభ్యులు పురుషోత్తం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బరువు...బాధ్యత...!



**రాజోలి, మేజర్ న్యూస్ :** కూటి కోసం కోటి విద్యలన్నట్లు ఈ దృశ్యం చూస్తే అర్థమవుతుంది. చంటి బిడ్డను నడుముకు కట్టుకొని, తలపై బరువుగాల దుస్తుల బ్యాగుని పెట్టుకొని గ్రామాలు తిరుగుతూ ఓ మహిళ శుక్రవారం రాజోలి మండలంలోని తూర్పు గార్లపాడు గ్రామంలో బట్టలు విక్రయించేందుకు వచ్చింది. ఈ దృశ్యం చూసిన సూర్య విలేకరి క్లిక్ మనిపించాడు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్పంచ్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నిర్వహించిన బంజారా ప్రీమియర్ లీగ్ సెషన్ -1 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను సర్పంచ్ కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు ఆడడం వలన యువకులు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి ఆర్గనైజర్ నుండి మొదటి బహుమతి 60,000 రెండో వ బహుమతి 30,000 అందించనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకిళ్ల ఎంపిటిసి మహేందర్ నాయక్, సందీప్ కుమార్, రాజు నాయక్, రమేష్ పాల్గొన్నారు.

## బీజేపీ ఎన్నికల ప్రచారం



**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపాలిటీ 3.4.వార్డ్ లలో బిజెపి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి జలంధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య మరియు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ బాల్చేడు పావని మల్లికార్జున్ అఖిల రాజశేఖర్ రెడ్డి నియోజక కన్వీనర్ కర్నే స్వామి బిజెపి సీనియర్ నాయకులు కల్లూరు నాగప్ప దేవరింటి నరసింహారెడ్డి ఈసారి నాగప్ప మరియు వివిధ వార్డ్ కౌన్సిలర్లు మాజీ వార్డ్ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలో గత తొమ్మిది సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నను ఆశీర్వదించాలని జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సతీమణి పెద్ద మునగాలచేడు సర్పంచ్ విజయలక్ష్మి సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని వర్నే, ముత్యాలంపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముత్యాలంపల్లి వాగులో చెక్‌డాం నిర్మించడంతో చుట్టుపక్కల వందలాది ఎకరాలు సాగులోకి వచ్చాయని గుర్తు చేశారు. జాతీయ రహదారికి రాకపోకలు కొనసాగించడానికి వర్నే దగ్గర వాగులో వంతెన నిర్మించడం జరిగిందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఎన్నికలలో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, మమత, అరుణ, మహిళలు పాల్గొన్నారు.

# ఓటర్లును బెదిరించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటాను, లేదంటే నీవు తప్పుకుంటావా !

- 10 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తే నీవు ఇచ్చే మర్యాద ఇదేనా
- ఎమ్మెల్యే ఆల అసభ్యకరమైన మాటలను మాట్లాడటం మానుకో
- కొత్తకోట మాజీ సింగల్ విండో అధ్యక్షులు రావుల సురేందర్ నాథ్ రెడ్డి



**కొత్తకోట మేజర్‌న్యూస్:** కామాయపల్లిలో నేను ఓటర్లును బెదిరించినట్లు నీవు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటా, లేదంటే నీవు తప్పుకుంటావా, నేను సీఎం రిలీఫ్ ఫండ్ తీసుకుంటే నీ ఇంట్లోనుండి ఇస్తున్నావా ,10 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తే నీవు ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ, దేవరకద్ర బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి నీవు అసభ్యకరమైన మాటలను మాట్లాడటం మాను కోవాలని కొత్తకోట మాజీ సింగల్ విండో అధ్యక్షులు రావుల సురేందర్ నాథ్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం కానాయపల్లి గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజి సింగల్ విండో అధ్యక్షులు రావుల సురేందర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ కానాయపల్లి గ్రామంలో ఎస్సీ కాలని, ఆర్ అండ్ ఆర్ సమస్యల పై మాట్లాడితే నీవు వన్ టైం సెటిల్మెంట్ చేస్తానని హామీ ఇచ్చి నేటికి పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా కొనసాగి చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. సింగల్ విండోలో 40 లక్షలు వరకు నేను అవకతవకలు చేశానని నీ ఓటమి భయంతో ఎన్నికల ప్రచారంలో అబద్ధపు మాటలు మాట్లాడావు. నేను అవకతవకలు చేసినట్లు ఉంటే నిరూపించు లేనిపోని అబద్ధాల మాటలతో అసభ్యకరమైన మాటలు మాట్లాడటం సరికాదు. నీవెంత, నీ వయస్సు ఎంత నా గురించి స్థాయికి మించి మితిమీరిన మాటలు మాట్లాడడం సరికాదని అన్నారు. నిర్విన్ గ్రామ సర్పంచి విశ్వనాథం గ్రామ ప్రగతి కొరకు బీటీ రోడ్డు నిర్మాణం గురించి మాట్లాడితే నోటికొచ్చినట్లు బూతు మాటలతో మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పార్టీలు మారడం వారి యొక్క స్వాతంత్రం పార్టీలు మారితే ప్యాకేజీల గురించి మాట్లాడుతావా ఇంతకుముందు నీవు ఏ పార్టీలో ఉన్నావు ప్రస్తుతం ఏ పార్టీ లో ఉండి పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నది జ్ఞాపకం చేసుకో.. మా తమ్ముడు రావుల చంద్రశేఖర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి వాళ్లకు ఎంత ముడుపులు ఇచ్చావు, నన్ను కానాయపల్లి లో ఉండనీయమని నీ ప్రచారంలో నన్ను బెదిరిస్తావా. నేను ఎప్పటికీ నా కానాయపల్లి గ్రామంలోనే ఉంటాను నీవు ఎన్నికల్లో ఓడితే నీ అన్న సాగర్ లో ఉండగలవా అంటూ... ప్రభుత్వ పథకాలను పొందెందుకు ప్రతి పౌరుడి హక్కు నేను ముఖ్యమంత్రి సహాయ నీది నుంచి చెక్కును తీసుకుంటే మీ ఇంట్లో కెళ్లి ఇస్తున్నట్లు బాధపడుతున్నావు. నీవు చేస్తున్న ఎన్నికల ప్రచారంలో లేనిపోని మాటలు మాట్లాడితే ఊరికనేది లేదని, పచ్చగా ఉన్న మా గ్రామంలో చిచ్చు పెడితే ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రావుల రాజేశ్వరమ్మ , మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ , శివకుమార్ యాదవ్, సిద్దయ్య, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్చినట్టు రాష్ట్రంలో కల్వకుంట్ల ప్రభుత్వంను మార్చాల్సిన సమయం వచ్చింది

### - అలంపూర్ నియోజకవర్గంలో బహుజన ఆశీర్వాద సభ



**ఐజ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు సభలు, సంబరాలతో హోరెత్తిస్తున్నాయ్ ఈ క్రమంలోనే అల్లంపూర్ నియోజకవర్గం ఐజ.లో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుజన ఆశీర్వాద సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అల్లంపూర్ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ఎస్ ప్రసన్న కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పాలన చాలా దారుణంగా మారిందని విద్యార్థులను కోసంతైన పట్టించుకోవడంలేదని ముఖ్యంగా రైతుల పేరు చెప్పుకుంటూ రైతుల కడుపు కొడుతోందని విమర్శిస్తూ తెలంగాణలో ఉన్న భూములను పూర్తిగా వ్యాపారం చేసేసారని నేలలో ఉన్న సారామును మొత్తం కల్వకుంట్ల కుటుంబ మింగేసిందని ఇటువంటి సమయంలో మనం పొలంలో పంటను ఎలాగైతే మారుస్తామో అలాగే రాష్ట్రంలో కూడా కల్వకుంట్ల అనే పంటను మార్చకపోతే రాష్ట్రం వల్లకాడు అవుతుందని విమర్శించారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకి సోదరులను ఎస్టీ జాబితాలో కలుపుతామని హామీ ఇచ్చారు. అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఏ ఒక్కరు ఇంతవరకు ముఖ్యంగా బహుజనులు హెలికాప్టర్లో వచ్చి ఈ విధంగా ఉన్నతమైన ప్రచారాలు చేయలేదని ఇలా చేశామంటే ఆ గొప్పతనం అంతా మా బహుజనుల ద్వారానే సాధ్యమైందని మాకు ఏ శ్రీమంతుడు ఏ డబ్బు ఉన్న దనికుడు దానం చేయలేదని మా పిల్లలే మా కూలీలే మా బహుజనులే మాకు దానం చేశారని వాళ్ళు చేసిన దానంతోనే మేము మా ప్రచారాలు నిర్వహించుకుంటున్నామని తెలియజేశారు. మన రాష్ట్రం సుభిక్షంగా మంచిగా ఉండాలంటే ఇతర పార్టీలకు ఓటు వేయకుండా బహుజన పార్టీ అయినా మన పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో మన ఆర్ఎస్ ప్రసన్న కుమారుని గెలిపించుకుంటే మన అలంపూర్ అభివృద్ధి చెందుతుందని లేదంటే మళ్లీ ఒక రెడ్ల చేతిలోకి రాష్ట్రం ఎంత ఉందని తెలియజేశారు. ఈ సభలో బీఎస్పీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బహుజనులు మహిళలు విజయవంతం చేశారు.

# వెల్టూరు గ్రామంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వలసలు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేఘా రెడ్డి, గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన వెల్టూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈరోజు ఉదయం మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన ముఖ్యులు ముష్టి వెంకట్రాములు మెరుగు అడివన్న మెరుగు శ్రీనివాసులు చెరుకు నాగరాజుగౌడ్ చెరుకు రంజిత్ గౌడ్ వెంకటయ్య (పఠాన్) బండి ప్రవీణ్(ఆటో రాజు) ఆవుల కృష్ణ జల్లి కురుమూర్తి, కావలి ఆంజనేయులు కావలి రవి కావలి రాములు గొల్ల కురుమయ్య మూలమల్ల వెంకటేష్ గొల్ల బాలయ్య షేరి రాజు మల్లక్ చెనురాయుడు బసరత్ బుచ్చన్న ఎరుకల ఆంజనేయులు ఖదీర్ గుడిసె కృష్ణయ్య మన్యం జల్లి వెంకటయ్య తదితరులు మేఘన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి మేఘ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. మాజీ సర్పంచ్ కుర్వ బాలుచంద్రయ్య, ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి, వద్దే శేఖర్, దిండు రవి, డీలర్ శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు.

# చంద్రగఢ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

### - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మఖ్తల్ నియోజకవర్గం అమరచింత మండలంలోని చంద్రగఢ్ కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. మక్తల్ నియోజకవర్గం లోని ఉట్కూర్ మండలం పులిమామిడి, అమరచింత మండలం చంద్రగఢ్ లలో మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, ప్రశాంత్ రెడ్డిలతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జూరాల, పులిమామిడి, చంద్రగఢ్, నారాయణపేట రోడ్లు దారుణంగా ఉన్నాయని, పదేళ్లలో కనీసం రోడ్లు బాగుచేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే రోడ్లు బాగు చేయడంతోపాటు చంద్రగఢ్ కోటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, వివాహానికి లక్ష రూపాయలు, పది తులాల బంగారం, రైతు భరోసా కింద 15వేలు, ఆరోగ్య శ్రీ కింద 10లక్షల వరకు వైద్యం, ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమ్ అమలు, 6 నెలల్లో మెగా డీఎస్సీ, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, జర్నలిస్టులకు ఉచిత ఇళ్ల స్థలాలు ఇస్తామని అన్నారు. ఆయా గ్రామాల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇటు క్రిష్ణ, మాగనూరు మండలాల్లో కున్సి, గుడెబల్లూర్, ముడుమాల్ గ్రామాల్లో నేతలు బాలకృష్ణారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, లక్ష్మారెడ్డి, గడ్డంపల్లి హనుమంతు, రవికుమార్ యాదవ్, గోపాల్ రెడ్డి, కోళ్ళ వెంకటేష్, కల్లూరి రవికుమార్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి
## - బిఆర్ఎస్ నేత గౌరారం వెంకటరెడ్డి



**వీపనగండ్ల (మేజర్ న్యూస్):** కొల్లాపూర్‌లో బీఆర్‌స్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు కోసం ప్రతిఒక్కరు పని చేయాలని బీఆర్ స్ రాష్ట్ర నాయకులు గౌరారం వెంకట్రెడ్డి అన్నారు. శు క్రవారం అయన వీపనగండ్ల గ్రామ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. స్వరాష్ట్రంలో కెసిఆర్ సిఎమ్ అయిన తరువాత జరిగిన అభివృద్ధికీ గత నాయకుల పాలనలో జరిగిన అభివృద్ధి పట్ల ప్రజలకు వివరించాలసిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రైతు మేలు కోరే నాయకుడు సిఎం కెసిఆర్ అని ఆయన అన్నారు. రైతుబంధు. రైతుభీమా. ఇరవై నాలుగు గంటల విద్యుత్ ఇచ్చి రైతు పక్షపాతిగా నిలిచిన బీఆర్‌స్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి. రైతుబందు మండల అధ్యషుడు మల్లయ్య. నాయకులు సుదర్శన్ గౌడ్. ఎత్తంబాలస్వామి. ఎర్రవేంకటయ్య. అయ్యన్న. మీసాల శ్రీను. నారాయణరెడ్డి. కరుణాకర్రెడ్డి. యువకులు తదితరులు పాల్గొన్నారు.

## "పిల్లల కోసం తొలిమెట్టు" విద్యార్థులే గురువులుగా




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విద్యార్థులు తమ చదువుతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉత్తమ పౌరులుగా రాణించాలని కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ వైస్ ప్రిన్సిపల్, ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాగర్ కర్నూల్ యూనిట్ ఆధ్వర్యంలో పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమం పై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు, వాలంటీర్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అనేక విషయాలతో పాటు లైఫ్ స్కిల్స్ పై అవగాహనను కల్పించాలన్నారు. ఈ నెల 18 నుంచి వాలంటీర్లకు కేటాయించిన పాఠశాలలో తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే రామకృష్ణారావు తెలిపారు.

## జీనెక్స్ విత్తనాలతో అధిక దిగుబడి
## - రీజియన్ మేనేజర్ కోటిరెడ్డి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జీనెక్స్ వరి సన్న రకపు విత్తనాల ద్వారా అన్ని నేలలలో అధిక దిగుబడి సాధ్యమవుతుందని కంపెనీ రీజియన్ మేనేజర్ కోటిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని గన్యాగుల గ్రామానికి చెందిన రైతు నరసింహారెడ్డి వ్యవసాయ పంట పొలాన్ని రైతులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జీన్ ఎక్స్ సన్నరకప్పు వరి సాంబ విత్తనాల ద్వారా 125 రోజులలో ఎకరాకు 30 కింటల్లో వరకు దిగుబడి వస్తుందని వివరించారు. తెగులు తక్కువగా ఉండి అధిక దిగుబడి వస్తుందని 25 నుండి 30 రోజులలోపు నాటుట వలన అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి ఫర్టిలైజర్ యజమాని జాజుల బాలరాజు కంపెనీ మార్కెటింగ్ అధికారి రామచందర్ తో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఆరు గ్యారెంటీ లపై విస్తృత ప్రచారం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వివిధ వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం గడపగడపకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 16వ వార్డులో సీనియర్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ తో పాటు కౌన్సిలర్ ఎజాస్, యువ నాయకుడు సంతు యాదవ్, రామకృష్ణతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లపై ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు, అదేవిధంగా పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్, పర్షపాకుల శేఖర్, వర్కాల భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్ వివిధ వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభివృద్ధి, సంక్షేమం అందించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు, ఈ ప్రాంత అభివృద్ధి జరగాలంటే కసిరెడ్డి నారాయణరెడ్డి ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# బిజెపి బీసీ నాయకుల దారెటు.... ?

**అడ్డాకుల, మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలోని వివిధ మండలాలలో భారతీయ జనతా పార్టీకి చెందిన బీసీ నాయకుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. " దేవరకద్ర గడ్డ, బిజెపి బీసీ నాయకుల అడ్డా " అంటూ మొన్నటి వరకు బిజెపి నాయకులు దేవరకద్ర బాలన్న , ఎగ్గని నర్సింలు, ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల నాయకులతో సంప్రదింపులు జరిపి పార్టీని బలోపేతంగా మార్చారు. ఈ క్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన దేవరకద్ర నియోజకవర్గం అభ్యర్థులుగా రెడ్డి వర్గానికి చెందిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలకు టికెట్ కేటాయించారు. భారతీయ జనతా పార్టీకి చెందిన డోకూరు పవన్ కుమార్ రెడ్డి టికెట్ కేటాయింపులలో దరఖాస్తు చేసుకోలేదు. దీంతో బీసీ వర్గానికి చెందిన ఎగ్గని నర్సింలు, దేవరకద్ర బాలన్నలు టికెట్ వస్తుందని ఎంతో ఆశతో, ఆత్రుతతో ఎదురు చూసి తమ క్యాడర్ ను పెంచుకుంటూ వచ్చారు. చివరికి అనుకోని పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొండ ప్రశాంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీలోకి మారటం, దేవరకద్ర టికెట్ కేటాయించడంతోపాటు బీ. ఫామ్ ఇవ్వటం వెను వెంటనే జరిగిపోయాయి. దీంతో ఎంతో ఆశగా ఎదురుచూసిన బాలన్న, నర్సింలు, కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఏమి చేయాలో తెలియని పరిస్థితులలో దేవరకద్ర బాలన్న తన అనుచరులు, బిసి నాయకులతో కలిసి ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు. చివరికి భారతీయ జనతా పార్టీ అధిష్టానం సూచన మేరకు ఎన్నికల బరినుండి తప్పుకున్నారు. నర్సింలు, బాలన్నలు అభ్యర్థి ప్రచారంలో పాల్గొనకుండా దూరంగా ఉన్నారు. కిందిస్థాయి కార్యకర్తలు కొంతమంది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరారు. చాలామంది బీసీ వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, యువకులు, ఏ పార్టీకి వెళ్లాలో అర్థం కాక స్థిరంగా ఉండిపోయారు. ప్రస్తుతం బిజెపి అభ్యర్థి అయిన కొండా ప్రశాంత్ రెడ్డి గ్రామాలలోని భారతీయ జనతా పార్టీకి చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలను, కలుపుకుపోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దేవరకద్ర నియోజకవర్గంలో అభ్యర్థులకు టికెట్లు ఖరారు కాకముందు యువకులు, నిరుద్యోగులు, బీసీలు, చాలామంది భారతీయ జనతా పార్టీ వెంట నడిచారు. దేవరకద్ర నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఓటర్లు రెడ్డి వర్గానికి చెందిన వారిని గెలిపించడం జరిగింది. నియోజకవర్గం ఏర్పడినప్పుడు మొదటిసారి ఎమ్మెల్యేగా సీత దయాకర్ రెడ్డి, ఆ తర్వాత జరిగిన ఎన్నికలలో రెండు పర్యాయాలు ప్రస్తుత ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని గెలిపించారు. ఈసారి బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో బీసీ నినాదం బలంగా వినిపించినందుకు దేవరకద్ర బీజేపీ అభ్యర్థిగా బీసీలకు కేటాయిస్తారని, ఎలాగైనా బీసీ నినాదంతో బిసి నాయకున్ని ఈసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామనే ధీమాతో ఉన్న బీసీ వర్గం నాయకుల ఆశలపై అధిష్టానం నీళ్లు పోసినట్లు అయిందని కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. ఇటు బీసీ నాయకులకు టికెట్ కేటాయించకపోవడం, టికెట్ కేటాయించిన రెడ్డి వర్గానికి చెందిన అభ్యర్థి బీసీ నాయకులను దూరంగా ఉంచడంతో కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు ఏ పార్టీలోకి వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా బీజేపీ అభ్యర్థి కొండ ప్రశాంత్ రెడ్డి కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలను కలుపుకుని ప్రచారంలో ముందుకు సాగుతారో.. లేదో.. వేచి చూడాలి.

# కెసిఆర్‌ను ఇంటికి పంపితేనే బడుగుల బతుకులు మారుతాయి
## - గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** గత పది సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించకుండా ఫామ్ హౌస్కే పరిమితమైన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ను ఇంటికి పంపితేనే బడుగుల బతుకులు మారుతాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డిలి ప్రజలను కోరారు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల లట్టుపల్లి ఎర్రగుంట తండా రావులచెరువు తండా బద్దెతాండ ఉడుగుల కుంట తండా నక్కల చెరువు తండాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట్ల కుటుంబం రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిందని తెలంగాణ సాధించుకుంటే నీళ్లు నిధులు నియామకాలు ఉంటాయని ఆశపడిన తెలంగాణ ప్రజలకు నిరుత్సాహం తప్ప ఏమి ఒరగలేదని దుయ్యబట్టారు మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇస్తే తెలంగాణ ప్రజలను అమ్ముకోవడం తప్పనిసరి అని విమర్శించారు మరోవైపు కల్లబొల్లి మాటలు చెబుతూ మాయమాటలు చెబుతూ రెండు పర్యాయాలు నాగర్‌కర్నూల్ ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి నియోజకవర్గానికి ఏమీ అభివృద్ధి చేశాడు ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు. 30 సంవత్సరాలు అధికారం చెలాయించిన నాగం జనార్ధన్ రెడ్డి పేదల ప్రజల బియ్యాన్ని సైతం వదలకుండా మెక్కడంతో బియ్యం రెడ్డి అనే నామకరణాన్ని నాగర్ కర్నూల్ ప్రజలు ఇచ్చారని గత పది సంవత్సరాలు ఏ చెరువులను వదలకుండా ప్రాజెక్టు పేరుతో వండుమటిని తరలించకపోయి కోట్ల రూపాయలు గడించుకొని నిరుపేదలకు పైసా సహాయం చేయలేని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి కూడా మట్టి జనార్ధన్ రెడ్డి అనే నామకరణం చేయడం చెప్పుకోదగ్గ విషయమని విమర్శించారు నిన్న మొన్నటి వరకు మర్రి జనార్ధన్ రెడ్డి అనే వ్యక్తి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డాడని కేసులు వేసిన నాగం జనార్ధన్ రెడ్డి మర్రి పక్కల చేరడం మర్రి జనార్ధన్ రెడ్డి చేసిన అవినీతిలో ఎంత వాటా తీసుకొని అతని పక్కల చేరాడు ప్రజలకు తెలిపాలని విమర్శించారు గత 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో కూచుకున్న కుటుంబానికి ఏ ఒక్క చిన్న మచ్చ కూడా లేదని పదవులు లేకున్నా నాగర్కర్నూల్ ప్రజల మధ్యలోనే ఉన్న కూచుకుల వారసుని నాగర్కర్నూల్ ప్రజలు గొప్ప మనసుతో ఆశీర్వదించాలని వేడుకున్నారు రాబోయే ఎన్నికలలో నాగర్కర్నూల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తూమ్ అరచరణ్ రెడ్డి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చేసిస్తా : బిజెపి అభ్యర్థి దేవని సతీష్ మాదిగ



**లింగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి సర్కార్ రావాలని డబల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి పరుగులు పెడుతుందని అచ్చంపేట నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి దేవని సతీష్ మాదిగ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ధారారం, క్యాంపు రాయవరం, రాయవరం, కెసితాండ ,అంబటిపల్లి శాయిన్ పేట, కోమటికుంట గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బిజెపి అభ్యర్థి దేవని సతీష్ మాదిగ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ అని దేశానికి సూపారి పాలన అందించే సత్తా కేవలం బిజెపికి ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అణగారిన వర్గాల పార్టీ అని చెబుతున్న రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో 75 సంవత్సరాల కాంగ్రె ఎమ్మెల్యేగాస్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ,మైనారిటీలు సీఎంలు అయ్యారా అని ప్రశ్నించారు. ఇంతవరకు అందరికీ అవకాశం ఇచ్చారని ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఒకసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ, జిల్లా కార్యదర్శి శ్రీను నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మానాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మండల ఇన్చార్జ్ బల్మూర్ జానకి, మండల పార్టీ అధ్యక్షుడు సలేశ్వరం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అజ్జు అంతిమయాత్రలో పాడే మోసిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆల



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి చెందిన ముస్లిం మైనార్టీ నేత, ఆలన్న సైనికుడు, బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ ఆలన్న వీరాభిమాని అజ్జు గుండెపోటుకు గురై మృతి చెందగా, విషయం తెలుసుకున్న దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఆల మంజుల కుటుంబ సభ్యులతో హాజరై, ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి , మనోధైర్యం ఇస్తూ ,ఆయన సేవలను గుర్తు చేసుకుని ఆపుకోలేక ఎమ్మెల్యే ఆలా కంటతడి పెట్టారు. అంతేకాకుండా ప్రచార కార్యక్రమాన్ని పక్కనబెట్టి అజ్జు ఇంటి దగ్గరే ఉండి అంతిమయాత్రలో పాడే మోసి జనాజ నమాజ్ చదివి, ముస్లిం స్మశాన వాటిక వరకు వెళ్లి ఖనన కార్యక్రమం పూర్తయ్యే వరకు దగ్గరుండి ముస్లిం సాంప్రదాయ ప్రకారం జరిగిన అంతిమ సంస్కారంలో పాల్గొని ఆదర్శంగా నిలిచారు. అకాల మరణం చెందిన అజ్జు కుటుంబ సభ్యులకు ప్రభుత్వపరంగా, పార్టీ పరంగా ఆదుకుంటామని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమా శ్రీకాంత్ యాదవ్, దేవరకద్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, ముస్లిం మైనార్టీ సోదరులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో వైద్య శిబిరం



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని కస్తూరి పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు దాదాపు 300 బాలికలకు పరీక్షించినట్లు డాక్టర్ క్లైవెన్ మార్క్ తెలిపారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దోమల బారిన పడకుండా మస్కిటో కాయల్ దోమతెర ఉపయోగించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుచిత్ర, కౌసల్య ఏఎన్ఎంలు వెంకటమ్మ కృష్ణవేణి ఆశా కార్యకర్తలు ఎస్ ఓ దీప్తి ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## బాధితుడికి ఫోన్ అప్పగింత

**గోపాలపేట మేజర్‌న్యూస్:** గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించబడిన సెల్ ఫోన్ ను సిఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి సెల్ ఫోన్ అప్పగించినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న రమేష్ శర్మ దాదాపు రెండు నెలల క్రితం గృహలక్ష్మి పథకంలో భాగంగా అప్లికేషన్ తీసుకునే క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి తన మొబైల్ ఫోన్‌ను ఎత్తుకెళ్లారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని కేసు నమోదు చేసుకొని సిఈఐ ఆర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సెల్ ఫోన్ గుర్తించి బాధితునికి అప్పజెప్పినట్లు ఎస్సై తెలిపారు.

## ముస్లిం సోదరులకు రావుల ఆత్మీయ పలకరింపు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ముస్లిం సోదరులకు పవిత్రమైన నమాజు సందర్భంగా మదీనా మజీద్ దగ్గర మాజీ ఎం.ఎల్. ఎ రావుల. చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ప్రమోద్ కుమార్ రెడ్డిలు శుక్రవారం కలిసి ముస్లిం సోదరులను కలిసి ఆత్మీయంగా పలకరించా రు. నిరంజన్ రెడ్డి ,తాను ముస్లిం సోదరుల అభివృద్ధి,సంక్షేమం కోసం కృషిచేశామని చెప్పారు. మంత్రి రూ: 3.50కోట్ల తో షాదిఖాన, 30లక్షలతో ఈద్గా నిర్మాణం, విద్యార్థుల కోసం మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ అభివృద్ధి ఇంకా కొనసాగాలంటే నిరంజన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ గట్టు యాధవ్, నందిమల్ల అశోక్, సర్దార్ ఖాన్,గులాం ఖాదర్ ఖాన్,సయ్యద్. జమీళ్, మహ్మద్. జహంగీర్, సమ్మద్, జోహెబు,ఫజల్ అరీఫ్, పాషా, ఖాదర్, బాబా తదితరులు ఉన్నారు.

## తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపల్ కు చెందిన బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు విభూది నారాయణ,ఎస్ కే కైరున్ షఫీ లు శుక్రవారం తూడి మేగా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. వనపర్తి పట్టణంలోని 8 వార్డ్ కౌన్సిలర్ విభూది నారాయణ, 26వ వార్డ్ కౌన్సిలర్ ఎస్ కే కైరున్ షఫీ లు ఎట్టకేలకు బీఆర్ఎస్ పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ పాపిరెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆయనకు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేఘరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు వెంకటయ్య యాదవ్, రైల్వే బోర్డు మాజీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఇంటింటి ప్రచారం ముమ్మరం



**వీపనగండ్ల (మేజర్ న్యూస్)** ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేసింది. శుక్రవారం వీపనగండ్లలో కాంగ్రెస్ మండల మహిళా అధ్యశురాలు వంగల సుకన్య రెడ్డి. అపార్టీ మండల అధ్యషుడు గోదాల బీరయ్య సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పార్టీ మే నిఫెస్టోను వివరిస్తూ కాంగ్రెస్‌కు ఓటు వెయ్యాలి అని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు పోతుల వెంకట్రెడ్డి. నక్కవిష్ణు. రవీందర్రెడ్డి. గోపి. జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చిన మంత్రి నిరంజన్ రెడ్డి

### - ఓయూ జేపీసీ విద్యార్థి నేత మారేడు ఈశ్వర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా ను ఎడ్యుకేషన్ హాబ్ గా మార్చిన ఘనత మంత్రి నిరంజన్ రెడ్డి కే దక్కిందని ఓయూ జేఏసీ విద్యార్థి నేత మారేడు ఈశ్వర్ చెప్పారు . శుక్రవారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు."తెలంగాణ పిలుపు– భారత రాష్ట్ర సమితి గెలుపు." అనే నినాదం చేత ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని 14 అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తున్నామని చెప్పారు. తెలంగాణ ఆకాంక్ష, ఉద్యమం, త్యాగాలు చేసిన అమరవీరుల చరిత్ర తెలియని వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. యువత సరైన నిర్ణయం తీసుకొని ఈ ప్రాంత వ్యతిరేకులకు స్పష్టమైన బుద్ధి చెప్పాలన్నారు.కాంగ్రెస్ కి ఓటు వేస్తే. ఆగమవుతామని, బ్రతుకులు చెదిరిపోతాయని యువత ఆలోచించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంత ప్రజలకు. యువతకు. భరోసా భద్రత. రక్షణ. సామాజిక న్యాయం అందించగలదని ఆయన చెప్పారు. ఎడారిగా మారిన ఉమ్మడి పాలమూరు జిల్లా సస్యశ్యామలంగా మారిందంటే బీఆర్ఎస్ పార్టీ కృషి ఉందన్నారు. ఇవ్వాల తాగు, సాగునీరు పుష్కలంగా లభించిందంటే నీళ్ల నిరంజన్ రెడ్డి పాత్ర ఉందని ఆయన చెప్పారు. నేడు వనపర్తిని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపించవలసిందిగా వనపర్తి ప్రాంత ఓటర్లను కోరారు. ఈ సమావేశంలో ఓయూ విద్యార్థులు ఓంకార్, ప్రతాప్, సురేష్, శంకర్, కురుమయ్య, స్వామి రవీందర్, మల్లేష్, సాయిరాం. తదితరులు ఉన్నారు.

## కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన తెలంగాణ ఉద్యమకారుడు రంగయ్య



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నియోజవర్గ పరిధిలోని ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన కరుడుగట్టిన తెలంగాణ ఉద్యమకారుడు, ఆమనగల్ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రంగయ్య తో పాటు వెంకటరమణ, విక్రమ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి సధారంగా పార్టీలోకి ఆహ్వానించారు, తెలంగాణ ఉద్యమకారుడు రంగయ్య మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడం జరిగిందని, కెసిఆర్ కనీస గౌరవం కూడా ఇవ్వలేదన్నారు, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తెలంగాణ ద్రోహులకే పదవులు కట్టబెట్టి ఉద్యమకారులను నీరుగార్చారని రంగయ్య మండిపడ్డారు, సర్వం కోల్పోయి 20 సంవత్సరాలుగా పార్టీ కోసమే పని చేసిన నన్ను గుర్తించకుండా అప్పుడే పార్టీలో చేరిన వాళ్లకు పదవులు కట్టబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు, మనసు చంపుకొని పార్టీలో పనిచేయడం ఇష్టం లేకనే కాంగ్రెస్ పార్టీలో కసిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరినట్లు రంగయ్య పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీనిని గెలిపించుకుందాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం,

### - మారేడు శివశంకర్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు - తాడూరు జెడ్పిటిసి మందడి రోహిణి గోవర్ధన్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూలు నియోజకవర్గం లోని తాడూరు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుల రాజేష్ రెడ్డి ని గెలిపించాలని కోరుతు శుక్రవారం తాడూరు జెడ్పిటిసి మందడి రోహిణి రెడ్డి, ఎంపిటిసి సంద రేణుక, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మారేడు శివశంకర్, తాడూరు గ్రామ సిపిఐ సహాయ కార్యదర్శి వెనుపోతుల పెద్ద కురుమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడూరు ఉపసర్పంచ్ ఎర్రోళ్ల బుచ్చయ్య, నారాయణ, సత్యం, కృష్ణయ్య, బాలయ్య పాల్గొని గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీలను తప్పకుండా అమలు చేస్తామని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొదటి సంతకం రైతుల రుణమాఫీ మీద చేశారు, దళితులకు ఉచిత కరెంటు,నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పథకం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాందే కనుక ఈనెల30 తేదీన జరిగే ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపిస్తే మనకు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజలకు నిజమైన అర్హులైన అందరికీ సమాన అవకాశాలు దక్కుతాయని అన్నారు.

## లక్ష్మమ్మ దేవి ఆలయంలో కార్తీకమాస పూజలు



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** కార్తీక మాస పూజలో భాగంగా శుక్రవారం ఉదయము ఏడు గంటలకు లక్ష్మీదేవి ఆలయం నుండి కాలనీ వాసులతో పాటు మక్తల్ పట్టణ భక్తజనులు అందరూ పెద్ద ఎత్తున బ్యాండ్ మేళాలతో ఊరేగింపుతో పడమటి ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకోన్నారు పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం నుండి లక్ష్మమ్మ దేవి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా సంగంబండ రోడ్డు కేరళ స్కూల్ వెనకాల శ్రీనివాస కాలనీలో నూతనంగా వెలిసిన శ్రీ లక్ష్మమ్మ దేవాలయం దగ్గరకు బ్యాండు మేళాలతో అరనామ స్మరణలతో అమ్మవారి విగ్రహాన్ని పల్లకిలో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకొని వచ్చారు అనంతరం ఎనిమిది గంటల నుండి శ్రీ లక్ష్మమ్మ దేవాలయ ఆవరణలో పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా ఉదయాన్నే 8 గంటలకు హోమము 10 గంటలకు అలంకరణ అభిషేకము అలంకరణము 11 గంటలకి గాయత్రి హోమం 12 గంటలకి కుంకుమార్చన 12:30 కి అభిజిత్ లగ్నమున కార్తీక దామోదర కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఒంటిగంటకు అమ్మవారికి మంగళహారతి నిర్వహించరు అనంతరం అమ్మవారి ఆశీస్సులు అందుకోవడానికి వచ్చిన భక్తజనులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూర్ణ జోషి పూజారి కాలనీవాసులు భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి మంద జగన్నాథం



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధి, బీఆర్ఎస్ సీనియర్ నేత మంద జగన్నాథం, ఆయన కుమారుడు మంద శ్రీనాథ్ శుక్రవారంకాంగ్రెస్ పార్టీలో చేరరు .అలంపూర్ టికెట్‌ను తన కుమారుడికి కేటాయించాలి అని పలుమార్లు అధిష్టానానికి మంద రిక్వెస్ట్ చేశారు. అయితే నాలుగు సార్లు ఎంపీగా గెలిచి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెగించి కొట్లాడిన తనను కాదు అని ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఇతరులకు ప్రాధాన్యతను ఇవ్వడం పట్ల ఆయన ఆగ్రహంగా ఉన్నారు. ఈ పరిణామాల దృష్ట్యా జగన్నాథం, ఆయన కుమారుడు మంద శ్రీనాథ్ పార్టీ మారేందుకు రంగం సిద్ధం అయ్యారు. శుక్రవారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో అలంపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపత్ కుమార్‌తో పాటు కలిశారు. పలు అంశాలపై చర్చించిన తర్వాత.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మంద జగన్నాథం సంబరాలు జరుపుకున్న కొండేరు గ్రామస్తులు జగన్నాథం కాంగ్రెస్ లోకి రావడంతో సొంత గ్రామం కొండేరులోని జగన్నాథం ఇంటిదగ్గర పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ పోతురాజు సోమనాద్రి కార్యకర్తలతో కలిసి బోనాలు కాల్చడం జరిగింది.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : ఎస్ రాజేందర్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ఎవరి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరిగిందో అభివృద్ధి చేసింది ఎవరు ప్రజలు గుర్తించాలి అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ సురేఖ. ఎంపీపీ శ్రీకల రాజవర్ధన్ రెడ్డి. వైస్ ఎంపీపీ రవికుమార్. ఎంపిటిసి సుజాత శ్రీనివాసులు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజవర్ధన్ రెడ్డి .సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**వీపనగండ్ల (మేజర్ న్యూస్ ):** బీఆర్స్ అభ్యర్థి బీరం హర్ష వర్ధన్ రెడ్డి కీ మద్ద తుగా ఆ పార్టీ శ్రేణులు వార్డుల వారీగా ఇంటింటి ప్రచారాన్ని ముమ్మ రం చేశారు. శు క్రవారం ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి. రైతుబందు మండల అధ్యషుడు మల్లయ్య నాయకులు ఎత్తం బాలస్వామి. మీసాల శ్రీను ఆధ్వర్యంలో వీపనగండ్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ తీసుకున్న విధానాలను వారు ప్రజలకు వివరిస్తూ మరోమారు కొల్లాపూర్ లో బీరంను గెలిపించాలి అని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు. యువ నాయకులు పాల్గొన్నారు.

## నోట్ల కట్టలతో ఓట్లను కొనాలనుకుంటున్నారు
### - బిఆర్ఎస్ నాయకులు కుర్వ విజయ్ కుమార్



**గద్వాల మేజర్ న్యూస్:** మా సామాజిక వర్గం అని చెప్పుకునే నాయ కులు నేడు నోట్ల కట్ట తో ఓట్లు కొనాలి అనే విష సంస్కృతికి తెరలేపుతున్నారని బిఆర్ఎస్ నాయకులు కుర్వ విజయ్ కుమార్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత బిఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపాటు. శుక్రవారం బిఆర్ఎస్ అభ్యర్థి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పటేల్ ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ శాంతియుతంగాఉన్న ఈ ప్రాంతంలో రాజకీయ వ్యభిచారనికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. సర్పంచ్ గా గెలవలేని మీకు కేసీఆర్ జడ్పి పదవి ఇచ్చారన్నారని, అందలం ఎక్కించిన పార్టీకి ద్రోహం చేశారన్నారు. సీడు మాఫియా కింద పనిచేసే మీకు బహుజన వాదం ఎలా పనిచేస్తుందన్నారు. ఎమ్మెల్యే కావాలనే అక్కసుతోనే బహుజన ముసుగులో దోపిడీ చేసేందుకు వచ్చారన్నారు. ఎవరు లేని కాంగ్రేస్ పార్టీ జెండా మోసిన నాయకులను కాదని నేడు కాంగ్రేస్ పార్టీ దళారుల చేతిలోకి పోయిందన్నారు. ప్రజలు నిలదీయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం...
### - మాజీ సర్పంచ్ రాములు నాయక్



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మరోసారి భారీ మెజారిటీతో విజయం సాధించాలని ఉమ్మడి నెర్లపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాములు నాయక్ ఆధ్వర్యంలో జాలుగడ్డ తాండలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఇంటింటికి తిరిగి తొమ్మిది సంవత్సరాలలో జరిగిన ప్రగతి అభివృద్ధిని చూసి లక్ష్మారెడ్డి చేసిన సేవలను గుర్తించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు మళ్ళీ లక్ష్మన్న గేలిస్తేనే మరింత అభివృద్ధి జరుగుతుందని. రాములు నాయక్ తెలిపారు.

## శ్రీరంగాపురం తహసీల్దార్ కార్యాలయం ఉద్యోగికి కేంద్ర ప్రభుత్వ కొలువు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం లోని జానంపేట గ్రామ నివాసి అయిన ఉపసారతి వెంకటయ్య, సత్యమ్మల మూడవ కుమా రుడు అయిన ఉపసారతీ శంకర్ ఇటీవల యూఎ ఎస్సీ నిర్వయించిన పరీక్షలలో ఉత్తీర్ణులు అయి కేంద్ర ప్రభుత్వ సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ గ్రేడ్-2 ఉద్యోగాన్ని సంపాదించాడు. అయితే శంకర్ ఇదివరకే 2019 నుంచి ఇదే మండలం తహసీల్దార్ కార్యాలయంలో మండల ప్రణాళిక మరియు గణాంక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగంలో సేవలు అందిస్తున్నారు. ఈ నెల 16వ తేదీన సెలక్షన్ కి సంబంధించిన తుది ఈమెయిల్ ను యు పి స్ సి వారు ఉపసారథి శంకర్ వ్యక్తిగత ఈమెయిల్ కి పంపడం తో తన భార్య పావని మరియు కుటుంబ సభ్యులు అయిన బాలరాజు, లక్ష్మినారాయణ, శిరీష , అఖిల, శివ, నిఖిల్, ఈశిక తో పాటు బంధువులు, స్నేయితులు సంతోషం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ సమక్షంలో చారగొండ మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి జైపాల్ యాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, వివిధ మండలాల నాయకులు ఉన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం
### - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్



**మక్తల్,రూరల్ మేజర్‌న్యూస్:** అన్ని వర్గాల అభివృద్ధి టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ అన్నారు శు క్రవారం మక్తల్ మండల పరిధిలోని భూత్పూరు, కాచ్ వార్, టేకులపల్లి, గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు ఓటు వేసే చాలు బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని చెప్పారు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన చిట్టెం రామ్మోహన్ రెడ్డిని బలపరిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భూత్పూర్ సర్పంచ్ కురువ హనుమంతు ఆ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న నరసింహులు పార్టీ సీనియర్ నాయకులు భీమేశ్వర రావు రాఘవేందర్ రెడ్డి చెన్నయగౌడ్ కాచు వార్ బిఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్ గౌడు, వెంకటేష్ గౌడ్, టేకులపల్లి బిఆర్ఎస్ నాయకులు శ్రవణ్ కుమార్, రాజు, నర్సింలు,మక్తల్ బిఆర్ఎస్ నాయకులు బండారిఆనంద్, ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్‌కు ఓటు వేయండి.ఎస్ఎన్ఆర్



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలోనీ తాటిపాముల, నగరాల, తాండ కంబాలాపూర్, నాగసానిపల్లి, వెంకటాపూర్, జానంపేట, షేర్ పల్లి గ్రామాలలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఓటు వేస్తే మన చేతితో మన కంటిని మనమే పొడుచుకున్నట్టు అవుతుందని, 50 ఏళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు ఏం చేయలేక పోయిందని, కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలకు అన్యాయమే తప్ప న్యాయం జరగదని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు సింగల్ విండో చైర్మన్ లు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో 2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలెక్షన్ కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన 06 చెక్ పోస్టులను, (01) ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ మరియు (05) ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టుల వద్ద ప్రతి వాహనాలను 24ఐ7 వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయడం జరుగుతుంది, దీనిలో బాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కూచూరు గ్రామస్తులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** కూచూరు గ్రామానికి టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి గొల్ల కురుమలు అందరూ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. యాదవ కాంగ్రెస్ లీడర్స్ బీసీ లీడర్స్ ఏకధాటిగా దుష్యం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు.అధిక మెజారిటీతో గెలిపిస్తామని మాట ఇచ్చారు.

## పియుతో ఫ్రూవిటెక్ ఒప్పందం హర్షణీయం: విసి రాథోడ్



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవి ద్యాలయంలో స్టార్ట ప్‌ను స్థాపించ డానికి మరియు సహకార ప్రాజెక్టుల ద్వారా పరిశోధనలను మార్పిడి చేయడానికి, న్యూఢిల్లీలోని డాక్టర్ జగదీష్ కాపుగంటి సీనియర్ సైంటిస్ట్ నిపిజర్ చే స్థాపించబడిన ఫ్రూవిటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఫ్రూవిటెక్ ఫౌండర్ డా.జగదీష్, కో ఫౌండర్ డా.అపరాజిత వైస్ ఛాన్సలర్‌ను కలుసుకుని రిజిస్ట్రార్ ప్రొ.గిరిజా మంగతాయారుతో ఎంఓయూను మార్చుకు న్నారు. స్టార్టప్ మైక్రోబయాలజీ విభాగంలో స్థాపించబడుతుంది. వచ్చే ఆదా యాన్ని రెండు పార్టీలు పంచుకుంటాయి. ప్రొఫెసర్ పిండి పవన్ కుమార్, డైరెక్టర్ రీసెర్చ్ సెల్, డాక్టర్ డి.మధుసూదన్ రెడ్డి డైరెక్టర్ అకడమిక్ ఆడిట్ సెల్, డాక్టర్ కిషోర్డైరెక్టర్ ఐక్యూఎసి, మైక్రోబయాలజీ విభాగం హెడ్ డా.శాంతిప్రియ పాల్గొన్నారు. ఫ్రూవిటెక్‌తో అవగాహన ఒప్పందంపై వైస్ ఛాన్సలర్ సంతోషం వ్యక్త పరిచారు. సిబ్బందికి మరియు విద్యార్థులకు ఒక వరంలా ఉండే ఫలవంతమైన ఫలితాలు లభిస్తాయని ఆశిస్తున్నాను. చొరవ తీసుకున్న మైక్రోబయాలజీ విభాగాన్ని వీసీ, రిజిస్ట్రార్, ఓ ఎస్డీ అభినందించారు.

## బీజేపీ పార్టీలోకి చేరికల



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని ఉండేకోడ్ గ్రామానికీ చెందిన వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, బీజేపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి : మాదిరెడీ జలంధర్ రెడ్డి సతీమణి : పాద్మజా రెడ్డి అధ్వర్యంలో బీజేపీ పార్టీ లోకి చేరినారు. శుక్రవారం రోజు ఉండెకోడ్ గ్రామంలో బిజెపి పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారానికి ముఖ్య అతిథిగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన జలంధర్ రెడ్డి గారి సతీమణి పద్మజా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గడపగడపకు వెళ్లి బిజెపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించి మరియు మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకై నిరంతరం పరితపించే నాయకుడు జలంధర్ రెడ్డి ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉండేకోడ్ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ఎం జగన్నాథం,పల్లె గోపాల్ రెడ్డి, కలాల్ రాములు గౌడ్, జంగం రెడ్డిపల్లె సర్పంచ్ గుట్ట రాములు నర్వ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాంపురం నరసింహులు, ఉండే కోడు బూత్ అధ్యక్షులు జానంపేట రమేష్ గారు, సి విజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చిన్నయ్య సాగర్, బిజెపి కార్యకర్తలు గద్వాల్ మల్లేష్ ఎం రాజేష్ గారు డి సంజయ్ కుమార్, మరికల్ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు సురేందర్ గౌడ్ మరియు ఉండేకోడ్ గ్రామ బీజేపీ కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్పై

**కోయిలకొండ మేజర్ న్యూస్:** సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందిన వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న అసెంబ్లీ ఎలక్షన్లో భాగంగా ప్రజలు శాంతియుత వాతావరణం లో ఎలాంటి భయభ్రాంతులను లేకుండా ఓటు వేయాలని వింజమూరు, ఎల్లారెడ్డిపల్లి శే రీ వెంకట పూర్ , లింగల్ చేడ్ , సూరారం ,బూరుగుపల్లి తిరుమలోని పల్లి, కణాయపల్లి ,రాంపూర్ , ధమాయపల్లి , కేశవా పూర్ గ్రామాలలో రూట్ మార్చింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేష్, పోలీసులు బాలరాజ్, ఎండో టిబెటన్ బోర్డర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం : ఎమ్మెల్యే అబ్రహం

**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం శివణంపల్లి గ్రామ సర్పంచ్ గోవిందమ్మ హైదరాబాద్ హాస్పటల్లో అనారోగ్య కారణాలతో సర్పంచ్ గోవిందమ్మ అకాల మరణం చెందారు విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యేఅబ్రహం వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి అంతిమ్మ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే.

## క్రమసంఖ్య ఆధారంగా నియోజకవర్గానికి బియుల పంపిణి - జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి




**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల్, ఆలంపూర్ నియోజక వర్గాలకు బ్యాలెట్ యూనిట్లపై రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహన కల్పిస్తూ గద్వాల్, నియోజకవర్గానికి అధనపు బియుల ర్యాండమైజేషన్ పూర్తి చేసి క్రమసంఖ్య ఆధారంగా నియోజక వర్గానికి బియుల పంపిణి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలు నందు వివిధ రాజకీయ పార్టీల, అభ్యర్థుల సమక్షంలో బియుల ర్యాండ మైజేషన్ పూర్తి చేసి క్రమ సంఖ్య ఆదారంగా కేటాయించడం జరుగుతుందని అన్నారు. గద్వాల నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 20 మంది ఉన్నందున రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి బ్యాలెట్ యూనిట్లను మొదటి రాండమైజేషన్ నిర్వహించారు. ఇదివరకు ఉన్న 338 బ్యాలట్ యూనిట్లకు బదులుగా 378 బ్యాలట్ యూనిట్లు కేటాయించడం జరిగిందని, వాటిని ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ స్ట్రాంగ్ రూమ్ కు తరలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు బ్యాలెట్ యూనిట్ల ద్వారా ఓటు వినియోగంపై ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారుల ద్వారా అవగాహనను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , ఎన్నికలలో పాల్గొంటున్న అభ్యర్థుల సమక్షం లో ఇ వి ఎం గోడౌన్ ను ఓపన్ చేయిచి బ్యాలట్ యూనిట్ల ను క్రమ సంఖ్య ఆదారంగా చెక్ చేసి స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని రిటర్నింగ్ అధికారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఎన్నికల సూపరింటెండెంట్ నరేష్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తండ్రి గెలుపు తనయుడి ప్రచారం



**నవాబుపెట్ మేజర్ న్యూస్,** నవాబ్ పేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్ రెడ్డి కొల్లూరు నుండి భారీగా బైక్ లతో హాజరైన యువత ర్యాలీ తో స్వాగతం పలికారు.తన తండ్రి గెలుపు కోసం కొల్లూరు,పోమాల్ ఎంపిటిసి పరిధి గ్రామల్లో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకున్నారు.అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు లక్ష్మారెడ్డి గారిని అత్యధిక మెజారిటీ తో కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ యువ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి : జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** చిట్యాలలోని ఏఎంసీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ను శుక్రవారం వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి అందించే, డిస్ట్రిబ్యూషన్ కిట్లను రాండమైజ్ గా అధికారులు చెక్ చేసి పోలింగ్ ఏజెంట్ హ్యాండ్ బుక్, స్టేషనరీ కిట్, అడ్రస్ టాగ్స్, పోస్టర్స్, బ్యానర్, అన్ని రకాల ఎలక్షన్ మెటీరియల్ సరిగ్గా ఉండేలా చూడాలన్నారు. రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లు ఏర్పాటు చేసి పీ ఓ , ఏ పీ ఓలు ఎన్నికల సిబ్బంది వచిన్నపుడు, రూట్లా వారీగా కౌంటర్ క్రమం పద్దతి లో ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల సిబ్బంది కి భోజన సదుపాయాల ఏర్పాట్లను చూడాలని, వాహనాల పార్కింగ్, రవాణా లో ఎలాంటి ఇబ్బంది జరగకుండా రూట్ ల వారీగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి తిరుపతి రావు, ఆర్డిఓ పద్మావతి, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోజువారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలపై ప్రత్యేక దృష్టి సారించండి

### - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ఉదయ్ కుమార్




**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** ఎంసిఎంసి సెల్ ద్వారా రోజువారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలను పక్కాగా గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని జి1లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజువారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటి పై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. అలాగే షాటిల్కైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, మరియు సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియా పోస్టులపై నిఘా.. సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఎంసిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

### - మక్తల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి



**కృష్ణ మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యమని ఒక అవకాశం ఇవ్వండి అబివృద్ధి చేసి చూపిస్తా అని మక్తల్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కృష్ణ మండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి అలంపల్లి,కున్సి ,చేగుంట,అయినాపూర్, కుసుమూర్తి తంగిడిగి, కృష్ణ, హిందూపూర్, మురహరిదొడ్డి,ముడుమాల్ , గుడేబల్లూర్, ఖాన్ దొడ్డి ఆయా గ్రామాల్లో తిరుగుతూ ఇంటింటి కి వెళ్లి నరేంద్ర మోడీ పాలన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సార్లు ఎమ్మెల్యేగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఉన్న మక్తల్ నియోజకవర్గం అబివృద్ధి కి ఆమాడ దూరంలో ఉందని ఒక సారి బిజెపి కి అవకాశం ఇవ్వాలని మక్తల్ అబివృద్ధి చేసి చూపిస్తన్నన్నారు. అనంతరం కర్ణాటక కొలార్ ఎంపి మునుస్వామి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు బీజేపీ చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు,పనులను ప్రజలకు వివరిస్తూ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డిలి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని (తమ గుర్తు )కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో వివిధ పార్టీల యువకులు అధిక సంఖ్యలో బిజెపి పార్టీ జలంధర్ రెడ్డి సమక్షంలో చేరారు. వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు కొండయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, రాఘవేంద్ర, నారాయణ బట్, నారాయణ,కనకరాజు, అశోక్ గౌడ్,సినియార్ నాయకులు గ్రామల అద్యక్షులు, యూత్ అధ్యక్షులు,బూత్ స్థాయి అద్యక్షులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు

## అభివృద్ధి మరిచి ఆస్తులు సంపాదించుకున్న ఎమ్మెల్యే మనకొద్దు : చక్రాపూర్‌లో జిఎంఆర్

### - అచ్చపల్లి, కనకాపూర్ తండా, సుత్తితాండ, చక్రాపూర్‌లో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు





**మూసాపేట్ మేజర్‌న్యూస్:** మండలంలోని చక్రాపూర్ సుత్తి తాండ కనకాపూర్ తండా గ్రామాలలో శుక్రవారం దేవరక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి కి గ్రామ ప్రజలు గల్లి గల్లి లో ఘనంగా స్వాగతం కాంగ్రెస్ పార్టీ ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొన్నారు కనకాపూర్ తండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో జిఎంఆర్ సమక్షంలో చేరారు జిఎంఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి రామ్య నాయక్, హెమ్లు నాయక్, శంకర్ నాయక్, హన్మంత్ నాయక్, లక్ష్మణ్ నాయక్, మెగ్య నాయక్, శ్రీను నాయక్, తిరుమలి నరేష్, వెంకటేష్ నాయక్, తదితరులను పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ మీ చక్రపూర్ గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లలోనే ఈ టీఆర్ఎస్ నాయకులు ఉంటున్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం 9 తొమ్మిదేళ్లు అధికారంలో ఉండి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా మీ గ్రామంలో కట్టలేదు ఈ ఎలక్షన్లో మీ అందరి కృషి వల్ల నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంబడే మీ ఊరికి ఐదు లక్షల పథకం కింద డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు టిఆర్ఎస్ పార్టీ గ్రామాలలో నాయకులు కమిషన్ తీసుకుంటూ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే కమిషన్లకు అలవాటు పడి కోట్లకు సంపాదించుకున్నారు అభివృద్ధి మర్చి ఆస్తులు సంపాదించుకున్న ఎమ్మెల్యేలు తరిమి కొట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శెట్టి శేఖర్,మాజీ జెడ్పీటీసీ రమన్ గౌడ్, ఉమాడి అడ్డకుల మాజీ జెడ్పీటీసీ బల్ నర్సింహులు,జనంపెట్ మాజీ సర్పంచ్ వెంకటయ్య ,రాజేందర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పెద్ద వెంకటయ్య గ్రామ అధ్యక్షులు బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, గురకొండా ఆంజనేయులు, గడమిది చెనకేశులు, చిన్న మల్లేష్, ఉప్పారీ రమేష్, ఇసురంపల్లీ తిరుపతి, గంటెల నర్సింహులు, బోయ తిరుపతి, భగవంతు, గజ్జాలి తిరుపతి, గజ్జలి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి - డి. ఈ. ఓ. రవీందర్



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కలశాల విద్య కమిషనర్ వాకాటి కరుణ అదేశానుసారం ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదు వరకు చదివే పిల్లలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాటం కోసం చేపట్టిన కార్యక్రమ%శీ% " పిల్లలకోసం". కార్యక్రమం శుక్రవారం కళాశాలలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి మాట్లాడుతూ, విద్యార్థులు తాము చదువుకుంటునే సామాజిక సేవలో పాల్గొని ప్రాథమిక పాఠశాలలో వెనుకబడిన పిల్లలకు వేదిక్ మ్యాథ్స్ ను , నైతిక విలువలను పెపొందించలని సూచించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యా అధికారి రవీందర్ మాట్లాడుతూ, యం.వి.యస్. లో యన్.యస్.యస్. విధ్యార్థులు కళాశాలలో పరిశుభ్రత పాటించడం వల్ల కళాశాల శుభ్రంగా ఉందని పేర్కొంటూ తాను కూడా ఇదే కళాశాలలో చదివానని ,నేను కూడా యన్ యస్ యస్ వాలంటీర్ గా పనిచేశానని గుర్తు చేసుకున్నరు .విద్యార్థులు కూడా కష్టపడి చదువుతూ సామాజిక సేవలో పాల్గొని, ప్రాథమిక పాఠశాలలోనీ విద్యార్థులకు ప్రతి శనివారం ఒక గంట చదువు చెపుతూ వారి సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని , చక్కగా పని చేసిన వాలంటీర్లకు ప్రత్యేక బహుమతులు ఇస్తానని వాలంటీర్లకు చెప్పారు . ఆ తరువాత శిక్షణ పొందిన యన్.యస్. యస్ వాలంటీర్స్ కు నియామక పత్రాలు అందజేసి, మీకు కేటాయించిన పాఠశాలలకు వెళ్లి నవంబర్ 18 నుంచి తమ సేవ కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి, జిల్లా విద్యాధికారి రవీందర్ , బాలు యాదవ్ , శ్రీకాంత్ యన్. యస్. యస్ అధికారులు రాఘవేంద్ర రెడ్డి, నిరంజన్ గౌడ్, స్వరూప, నాగరాజు,ఖాదర్ వలీ, బాలరాజు, వీణ, వాలంటీర్స్ పాల్గొన్నారు.